తెలుగు దినపత్రిక

ప్రభాత

# జయభేరి

jayabheridaily.com

సంపుటి : 01
సంచిక : 127

పేజీలు : 6
వెల : 4

మల్కాజిగిరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

శుక్రవారం, 24-11-2023


మరో ప్రపంచం,
మరో ప్రపంచం,
మరో ప్రపంచం
పిలిచింది!
పదండి ముందుకు,
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం పైపైకి!



...శ్రీశ్రీ

## జయభేరి అక్షర తూటా

అయ్యబాబోయ్....
అధికార పార్టీ నేతలకు మొదలైంది గుబులు...

ఎక్కువ సీట్లు గెలుస్తాం..!
అని చెప్పిన నాటి నుంచే గెలిస్తే చాలు...!
అనేదాక వచ్చిందట...

నిశ్శబ్ద విప్లవం వెనక కాంగ్రెస్
ఉద్యమ పోరాటం చేస్తుందట...

గా ఉద్యమం మేమే చేసినం...
తెలంగాణను మేమే తెచ్చినం....
అని అన్న అధికార పార్టీకి కావలసిన సీట్లు వస్తాయో రావో....

ఎంతైనా...
ఎన్నికల సమరంలో.... ఎవరి గోల వారిదే.....

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్


మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889


'జయభేరి'
కౌంటర్ విత్
కడారి కామెంట్స్



... 2 లో



నిశ్శబ్ద విప్లవం
వెనుక
ఎవరికెన్ని..!

2 లో



అభివృద్ధి
చేసి చూపిస్తా

5 లో



## బిసిలకు రాజ్యాధికారం రావాలంటే
# బిజెపి రావాలి

- ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉంది
- పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణం
- బీజేపి అభ్యర్థి మేకల సారంగా పాణి నీ భారీ మెజారిటీతో గెలిపించండి
- వారసిగూడ రోడ్ షో సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

జయభేరి, సికింద్రాబాద్, నవంబర్ 23

బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి అధికారంలోకి రావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి ని గెలిపించాలని కోరుతూ బౌద్ధ నగర్ డివిజన్ లో నిర్వహించిన రోడ్ షో లో ఆయన పాల్గొని మాట్లాడారు.డివిజన్లలో ను ఎల్ నారాయణ నగర్ నుంచి ప్రారంభమైన రోడ్ షో భారీ ర్యాలీ వారసిగూడ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు ప్రాతినిధ్యత ఇచ్చిన మొదటి పార్టీ బీజేపి అని, ప్రధాని మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన నడుస్తుందని,బీజేపి అధికారంలోకి రాగానే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సీఎం అవుతారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధాని మోడీ వైద్య సహాయం కోసం రూ. 5 లక్షలు ను ఈ రాష్ట్రానికి రాకుండా కెసిఆర్

మిగతా 2 లో

# కేసీఆర్ కుటుంబానికే బంగారు తెలంగాణ



2 లో

- ప్రజలకు బొందల తెలంగాణగా మారింది
- ఇచ్చిన మాట తప్పిన రఘునందన్ రావు ఓటు అడిగే హక్కు లేదు
- భూమి లేని పేదలకు కూడా రూ.12000 రైతు బంధు ఇస్తాం
- కేసీఆర్ సర్కారును బొంద పెడితే వచ్చేనెల రూ.4 వేలు ఇస్తాం
- కేసీఆర్కు కూడా చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తా
- కేసీఆర్ దోచుకున్న లక్ష కోట్లు కక్కిస్తానని హెచ్చరించన రేవంత్ రెడ్డి



3 లో

## అందరూ సమిష్టి కృషియే
# గెలుపుకు నాంది

ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు మద్దతుగా మల్లాపూర్ శివ హోటెల్, ECIL X రోడ్ వద్ద కేటీఆర్ రోడ్ షో లో... రోడ్డు షో కి విచ్చేసిన సోదర సోదరీమణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.. అందరికీ నమస్కారాలు. మీ అందర్నీ చూస్తుంటే ఉప్పల్లో గెలిచిపోయామనిపిస్తుంది. బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఈరోజు అందరూ సమిష్టిగా పని చేస్తున్నారు. ఇక్కడికి విచ్చేసిన మీ అందరిని చూస్తుంటే ఏ పోటీ లేకుండానే ఎలక్షన్ అయిపోయినట్లుగా కనబడుతుంది. గడిచిన ఐదు సంవత్సరాలలో ఉప్పల్ నియోజకవర్గంలో మంచినీళ్లు, రోడ్లు, చెయ్యాల్సిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేస్తున్నాం. ఇంకా చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి. 30 తారీఖు మీరందరూ ఓటింగ్ లో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి, అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతున్నాను.

## డీపీఫేక్ వీడియోల
# కట్టడికి చట్టం

జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 23 :

డీప్ఫేక్ వీడియోలను సీరియస్గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్కి ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. ఇప్పుడా ఆయా ప్లాట్ఫామ్స్ ప్రతినిధులతో భేటీ అయింది. డీప్ఫేక్ వీడియోలను గుర్తించడంతో పాటు వాటిని పూర్తి స్థాయి కట్టడి చేయాలని కేంద్రం ఆదేశించింది. మరో పది రోజుల్లో ఈ చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పింది. ఈ మేరకు కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. డీప్ఫేక్ వీడియోలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వెల్లడించారు. టెక్నాలజీకి ఇదో

మిగతా 2 లో






## బీసీ ముఖ్యమంత్రితోనే
# ప్రగతి సాధ్యం

జయభేరి, నల్గొండ, నవంబర్ 23:

తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సి ఉందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. కొత్తగూడెం, సూర్యాపటల్లో జరిగిన బహిరంగసభల్లో బహిరంగసభల్లో పవన్ మాట్లాడారు. నిధులు, నియామకాలు, నీళ్లపై తెలంగాణ ఉద్యమం జరిగింది.. ఫ్లోరోసిస్ సమస్యతో ఇబ్బంది పడ్డ నల్గొండ జిల్లానే జనసేన పార్టీ ఆవిర్భావానికి స్ఫూర్తి..తెలంగాణలో బీసీలు రాజ్యాధికారం దిశగా ప్రయత్నం చేయాలి.. మోడీ నాయకత్వంలో దేశంలో అందరికి సమానత్వం నినాదంతో పాలన సాగుతుంది.. జనసేన మనస్ఫూర్తిగా బీజేపీకి మద్దతిస్తుందని ప్రకటించారు. తెలంగాణ ప్రచార సభల్లో పవన్ జై తెలంగాణ

మిగతా 2 లో

# బర్రెలక్క మేనిఫెస్టో



జయభేరి, మహబూబ్ నగర్ :

తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గ మారిన బర్రెలక్క అలియాస్ శిరీష తన మేనిఫెస్టోతో మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా నిలబడుతున్నందున సొంతంగా మేనిఫెస్టోను విడుదల చేసింది. ఆ మేనిఫెస్టోలో నిరుద్యోగుల అంశాలకు సంబంధించి కీలక హామలు ఇచ్చారు.

**శిరీష మ్యానిఫెస్టోలోని ప్రధాన అంశాలు:**

1. నిరుద్యోగం అంశంపై అసెంబ్లీలో ప్రశ్నలు అడుగుతాను
2. పేదలకు ఇళ్లు కట్టించేందుకు కృషి చేస్తాను
3. ఆర్టికల్ 41 నిరుద్యోగులకు అందాల్సిన హక్కుల కోసం పోరాటం
4. ప్రతి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు
5. ఉచిత విద్య , వైద్య సంరక్షణకు మద్దతు
6. నిరుద్యోగుల కోసం ప్రత్యేక కోర్సు - ఉచిత కోచింగ్ కు ప్రయత్న
7. ఉన్నత విద్య కోసం యువతకు ఉచిత కోచింగ్ అవకాశం

డిగ్రీలు చదివినా ప్రభుత్వ ఉద్యోగం రావడం లేదని.. అందుకే దృష్టి సారిస్తోందంటూ అప్పట్లో ఫేమస్ అయిన శిరీష అలియాస్ బర్రెలక్క వీడియో తీసింది. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన శిరీష తన వీడియోతో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాన్ని బద్నాం

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## కేసీఆర్ కుటుంబానికే..

దుబ్బాకకు రావలసిన నిధులు మామ అల్లుళ్లు సిద్దిపేటకు తరలించుకు పోయిం డ్రని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుపై ఆరోపించారు. గురువారం దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ విజయభేరీ సభలో రేవంత్ మాట్లాడారు. మూడేండ్లలో రఘునందన్ రావు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట తప్పిన బీజేపీ ఎమ్మెల్యేకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీ రాజకీయ కుమ్ములాటల్లో రఘునందన్ మునిగిపోయారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికే బంగారు తెలంగాణ అని, ప్రజలకు బొందల తెలంగాణగా మారిందని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను బక్కోన్ని అని అంటున్నాడు కేసీఆర్. బక్కోనికి బుక్కెడు బువ్వ, రెండు పెగ్గుల మందు కావాలి. కానీ 10వేల ఎకరాలు మింగినవ్. ఆ పక్క హరీశ్ రావు , మరోపక్క కేటీఆర్ ఉండి దుబ్బాకను ఎందుకు బంగారు తునుక చేయలేదు" అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు.ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500 లేకే గ్యాస్ సిలిండర్, ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం, వ్యవసాయానికే కాదు గృహావసరాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా అందజేస్తామన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు రాదని కేసీఆర్ చెబుతున్నారని... కేసీఆర్ మతిపోయి మాట్లాడుతుండో.. మందేసి మాట్లాడుతుందో తెలియడం లేదని విరుచుకు పడ్డారు. రైతుకే కాదు.. భూమి లేని పేదలకు కూడా రూ.12000 రైతు బంధు ఇస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల విద్యకు రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. ఈ నెల కేసీఆర్ ఉంటే 2 వేలే అని.. వచ్చేనెల కేసీఆర్ సర్కారును బొంద పెడితే రూ.4 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్కు కూడా చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని సెటైర్ విసిరారు. కేసీఆర్తో పాటు ఆయన కొడుకు, బిడ్డ ఉండడానికి ఖచ్చితంగా ఇలు కట్టిస్తానన్నారు. కేసీఆర్ దోచుకున్న లక్ష కోట్లు కక్కిస్తానని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## బిజెపి రావాలి

అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చాక పొదుపు సంఘాలకు వడ్డీ లేకుండా రూ.20 లక్షలు ఋణ సదుపాయాన్ని కల్పిస్తామని తెలిపారు.ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో ఒక్క బీసీ సీఎం కాలేదు అని బిజెపి గెలిస్తే తొలి బీసీ సీఎం తెలంగాణలో అవుతారని పేర్కొన్నారు బీసీ లకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి రావాలి అని, బీసీ ప్రధానిగా మోడీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాడు అని తెలిపారు.కెసిఆర్ లాగా ఫాం హౌజ్ లో పడుకునే సీఎం రాడు అని బిజెపి ప్రభుత్వం వస్తే ప్రజలకు న్యాయం చేస్తాడు అని , ప్రభుత్వ పథకాలు అందరికీ వస్తాయి అని,పోలీస్ నిర్బంధం ఉండదు అని స్పష్టం చేశారు.బిజెపి అభ్యర్థి మేకల సారంగా పాణి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎం ఆర్ పి ఎస్ గత 30 సంవత్స రాలుగ ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించామని, ఎస్సీ వర్గీకరణకు బీజేపి కట్టుబడి ఉంది అని,అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రవి ప్రసాద్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, మేకల కీర్తి హర్ష కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్క మేనిఫెస్టో

చేసేందుకే ఇలా చేస్తోందని అధికార పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేయడంతో శిరీషకు నిరుద్యోగుల నుంచి భారీ మద్దతు లభించింది. అప్పటి నుంచి శిరీషకు బర్రెలక్క అనే పేరు వచ్చింది. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి నిరుద్యోగుల తరఫున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో పాటు ఎన్నికల ప్రచారంలో కూడా చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయనకు ప్రజలు, యువత నుంచి మద్దతు కూడా లభిస్తోంది. కొల్లాపూర్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శిరీష (బారెలక్క), ఆమె తమ్ముడిపై కొందరు దుండగులు దాడి చేశారు. మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్క తన మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తుండగా తమ్ముడిపై దుండగులు దాడి చేశారు. ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని బర్రెలక్క ఏడుస్తూ చెప్పింది. ప్రజల మద్దతు పెరిగే కొద్దీ ఓట్లు చీలిపోతాయని ప్రత్యర్థులు ఇలాంటి దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. తమ్ముడిపై దాడి చేసి గాయపర్చడం దుర్మార్గమని వాపోయాడు. నిరుద్యోగులకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువకులు, నిరుద్యోగుల తరఫున స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తనకు, తన కుటుంబానికి ఆపదలో ఉన్నందున పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. దాడి ఘటనపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తానని బర్రెలక్క తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా వెనక్కి తగ్గేది లేదన్నారు. నిరుద్యోగ యువత కోసం పోరాడతానని కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి శిరీష అలియాస్ బర్రెలక్క అన్నారు. మరోవైపు బరేలక్కా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఆమెకు ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది.

## డీపీ ఫేక్ వీడియోల కట్టడికి చట్టం

సవాల్ విసురుతోందని అసహనం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో కట్టడి చేసేందుకు రెగ్యులేషన్స్ తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. అవసరమైతే కొత్త చట్టం చేయడానికై వెనకాడమని స్పష్టం చేశారు. ఉన్న చట్టాల్లో సంస్కరణలు చేసైనా డీప్ఫేక్ని అడ్డుకుంటామని తెలిపారు. "సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ ప్రతినిధులతో డీప్ఫేక్పై కీలక చర్చలు జరిగాయి. వచ్చే 10 రోజుల్లో ఇలాంటి వీడియోలను పూర్తి స్థాయిలో కట్టడి చేసేందుకు అవసరమైన రెగ్యులేషన్స్ని తీసుకొచ్చేందుకు అంతా అంగీకరించారు. సమాజానికి హాని చేసే ఇలాంటి టెక్నాలజీపై కచ్చితంగా దృష్టి పెడతాం. ఈ టెక్నాలజీని కట్టడి చేయాలన్న వాదనకు ప్రతినిధులందరూ మద్దతు తెలిపారు. ప్రస్తుతానికి రెగ్యులేషన్స్ అన్నీ డ్రాఫ్ట్ దశలో ఉన్నాయి. త్వరలోనే వీటిని వెల్లడిస్తాం". డీప్ఫేక్ వీడియోలను ఆటోమెటిక్గా గుర్తించేలా చర్యలు చేపట్టేందుకు సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ అంగీకరించినట్టు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఇందుకోసం చట్టాల్లో మార్పులు తెచ్చేందుకు కసరత్తు జరుగుతోందని వివరించారు. "కొత్త చట్టం తీసుకురావడమా..? ఉన్న చట్టాల్లో మార్పులు చేయడమా..? అనే దానిపై కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు డీప్ఫేక్పై పూర్తిస్థాయిలో కట్టడి తీసుకొస్తాం. దీనిపై అన్ని సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ సానుకూలంగా స్పందించాయి. నా వాదనలతో ఏకీభవించాయి. డీప్ఫేక్ వీడియోలను ఆటోమెటిక్గా గుర్తించే టెక్నాలజీస్ ఉన్నాయని వాళ్లు వివరించారు" అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఐటీ మంత్రి.

## బీసీ ముఖ్యమంత్రితోనే ప్రగతి సాధ్యం

నినాదంతో ప్రసంగం ప్రారంభిస్తున్నారు. జన్మనిచ్చిన తెలంగాణ జై తెలంగాణ అన్నారు పవన్. తెలంగాణలో మాట్లాడే అవసరం వచ్చిందన్నారు. పోరాట స్ఫూర్తి నీ ఇచ్చిన తెలంగాణ... అణగారిన తెలంగాణ కోసం తను అండగా వుంటానని.. వెనకడుగు ఎప్పుడు వేయనని అన్నారు. తెలంగాణలో వున్న పోరాట స్ఫూర్తి.. దేశమంతా వుంటే అవినీతి ఎప్పుడో వెళ్ళిపోయేదని అన్నారు. మీకు వెన్నంటి నిలబడే పార్టీలు తెలంగాణలో కావాలన్నారు. బీజేపీ పరిపాలన జరుగుతున్న రాష్ట్రాల్లో బీసీలకు ప్రాధాన్యత ఉందన్నారు. గద్దరన్నకు చెప్పిన మాటకు నిలబడుతానని.. గద్దర్ ఆత్మ శాంతిగా వుండాలంటే ఆయన ఆశయాలను సాధించాలని గుర్తుచేసుకున్నారు. నిధులు నీళ్లు నియామకాలు కోసం పోరాటం చేశారని అన్నారు. తన మద్దతు నిర్ణయం నరేంద్ర మోడీ కి వుంటుందని స్పష్టం చేశారు. కేసీఆర్ మీద గౌరవం, కేటీఆర్ మీద నమ్మకం వుందన్నారు. అయితే బీజేపీ వల్లనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 5 ఏళ్లకి ఒక్కసారి మాత్రమే ఎన్నికలు రావాలని.. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బాగుంటుందని ప్రజలకు సూచించారు. తను లేకపోయినా తెలంగాణలో జనసేన వుంది అంటే ఇక్కడి కార్యకర్తల కృషినాది మానవత్వం అన్నారు. సనాతన ధర్మం సోషలిజం రెండు ఓకే.. దానిలో వుండే విధంగా చేసిన దాశరథి నాకు స్ఫూర్తి అన్నారు. సనాతన ధర్మం సోషలిజం రెండింటినీ నేను నడిపిస్తా అన్నారు. మనస్ఫూర్తిగా బీజేపీకి మద్దతు జనసైనికులు ఇవ్వాలని అన్నారు. బీఆర్ఎస్ నీ ఎందుకు తిట్టలేదు అంటే ఆంధ్ర లో మాదిరిగా బాగా తిరగలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. 1200 మంది తెలంగాణలో బలి దానాలు జరిగాయన్నారు. ప్రతి చోట జన సేనకు బలం వుందన్నారు. నీళ్లు నిధులు నియామకాలు నినాదంతో పలు పార్టీలు కష్టపడ్డాయన్నారు. 'నిధులు, నియామకాలు, నీళ్లపై తెలంగాణ ఉద్యమం జరిగితే ఫ్లోరోసిస్ సమస్యతో ఇబ్బంది పడ్డ నల్లగొండ జిల్లానే జనసేన పార్టీ ఆవిర్భావానికి స్ఫూర్తి. తెలంగాణలో బీసీలు రాజ్యాధికారం దిశగా ప్రయత్నం చేయాలి. మోదీ నాయకత్వంలో దేశంలో అందరికీ సమానత్వం అనే నినాదంతో పాలన సాగుతుంది. జనసేన మనస్ఫూర్తిగా బీజేపీకి మద్దతిస్తుంది'' అని సూర్యాపేటలో పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణ వస్తే అవినీతి పోతుందని భావించామన్నారు. గత పాలకులు చేసిన తప్పే మళ్ళీ జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ చుట్టే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. లెఫ్ట్ మిత్రులతో మాట్లాడుతూ వుంటానని అన్నారు.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# నిశ్శబ్ద విప్లవం వెనుక ఎవరికెన్ని..!

**2023 సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయని నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు మాకు 60 పైనే అని ఒక పార్టీ అంటే మాకు 80 చిల్లర అని మరొక పార్టీ కాదు 70 నుంచి 75 మాకే అని మరొక పార్టీల ప్రచారం జోరుగా సాగుతోంది... ఈ సందర్భంగా జయభేరి సమగ్ర విశ్లేషణలో భాగంగా కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ విశ్లేషణ...**




జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆయా పార్టీల రాజకీయ నేతల మాటలు కోటలు దాటుతున్నాయి.. 10 సంవత్సరాలు అధికారాన్ని కోల్పోయి ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి సోనియా గాంధీ కి బహుమతిగా ఇవ్వాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో సోషల్ మీడియా ను వేదికగా చేసుకొని విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాల్లో నిశ్శబ్ద విప్లవాన్ని మూసుకొస్తుందని కాంగ్రెస్ పార్టీ బలంగా నమ్ముతోంది.

**ఇక అధికార బి ఆర్ ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రతి గడపలో తెలంగాణ రాష్ట్రంలో అందినాయని ముఖ్యంగా రైతుబంధు ఆసరా పెన్షన్ అందిన లబ్ధిదారులు కచ్చితంగా కారు గుర్తుకే ఓటేస్తారంటూ నమ్మకం పెట్టుకున్న పార్టీ అధినేతకు ఎక్కడో మూలన ఓటమి భయం పట్టుకున్నట్టుగా కనిపిస్తోంది... అందుకే కాబోలు సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ మాట్లాడిన ఫోన్ సంభాషణ ఇప్పుడు వైరల్ అవుతుంది... సిరిసిల్లలో కనీసం పార్టీ గెలవడానికి అయినా మీరు కష్టపడండి అని కేటీఆర్ తమ పార్టీ ముఖ్య నేతలకు చెప్పే ఫోన్ సంభాషణ తాను ఓడిపోయే పరిస్థితిలో ఉన్నానని భయం పట్టుకున్నట్టుగా మాట్లాడిన మాటలు స్పష్టతను కలిగిస్తున్నాయి.**

ఇక బిజెపి పార్టీ పక్క పథకాలతో డిగ్రీ విద్యార్థినులకు లాప్టాప్ అందిస్తామని చెప్పడం ఆరోగ్య భీమా లాంటి పథకాలను ఎరచూపడం ఫార్మా కంపెనీలను తిరిగి పునః ప్రారంభిస్తామని వాగ్దానం చేయడం లాంటి కొన్ని పథకాలు ఆశాజనకంగా కనిపించినప్పటికీ తెలంగాణ రాష్ట్రం నిండా బీజేపీ పార్టీ ఎక్కువ స్థానాలు గెలుచుకోలేదని ఆ పార్టీల నేతలకే తెలుసు కానీ వారు బయటపడటం లేదు... ఒకరకంగా చెప్పాలంటే ఆ పార్టీ నేతల మాటల్లో వింటే 2018 తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భాగంగా జిహెచ్ఎంసి ఎన్నికల్లో భాగంగా బిజెపి ఎంత పుంజుకొచ్చిందో మీరే తెలుసుకోవచ్చు అనే వాదనను మోసుకొస్తూ అధికార పార్టీకి కాంగ్రెస్ పార్టీకి ఓ సవాలు విసురుతుంది... ఇక బిఆర్ఎస్ పార్టీ ఎంఐఎం పార్టీలు కాస్తూ కూస్తూ తమ ఉనికిని చాటుకునేలా సీట్లు కొల్లగొట్టే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది..

**ఈ నేపథ్యంలో అధికార పార్టీకి వచ్చే సీట్లు ఎన్ని అనే అంచనాకొస్తే 40 నుంచి 60 మధ్య వచ్చే సంకేతాలు తెలంగాణలో కనిపిస్తున్నాయి... ఎందుకంటే ప్రతి గడపలో ఆసరా పెన్షన్ వితంతు పెన్షన్ వికలాంగుల పెన్షన్ రైతుబంధు కెసిఆర్ కిట్లు ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందినవి కాబట్టి వాటి వల్ల వచ్చే ఓట్లే ఎక్కువ శాతంగా అధికార ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించేందుకు దోహదపడనున్నాయి.. ఇక అభివృద్ధి మాటున అవినీతి కాలేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ కృంగిపాటు తదితర అంశాలపై ప్రజలు నిర్మొహమాటంగా నిరసనను వ్యక్తం చేస్తున్నప్పటికీ తెలంగాణ ఆత్మ గౌరవం తెలంగాణ ఉద్యమ చరిత్ర కెసిఆర్ పాత్ర మన ప్రాంతం మూడు మనకు ఎవరు బాసు మనకు మనమే బాసు అన్న మాటలు ఇప్పుడు తెలంగాణ ప్రజల్ని ఒకంత ఆలోచింప జెస్తున్నయ్...**

అదే నమ్మకంతో ఉన్నప్పటికీ ఎక్కడో మూలన అధికార పార్టీకి భయం వెంటాడుతూనే ఉంది ఎందుకంటే 10 సంవత్సరాలలో మొదటి ఐదు సంవత్సరాలు అంటే 2014 నుంచి 2018 వరకు పాలన పగ్గాలు చేపట్టిన టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి దిశగా అడుగులు వేసిన రెండవసారి 2018 ఎలక్షన్లో పూర్తిగా కొన్ని శాఖలను తెలంగాణ ముఖ్యమంత్రి తన దగ్గర పెట్టుకొని ఒక నియంతల పరిపాలించాడనే మాట ఆ నోట ఈ నోట గట్టిగానే వినబడుతుంది... ఇక్కడ ఏ ఇద్దరు ముగ్గురు కూడిన ఆటోలో వెళ్లిన బస్సుల్లో ప్రయాణించిన పాండవ చాయి దుకాణాలు చికెన్ సెంటర్లు మటన్ సెంటర్లు నాలుగు బజార్ల చౌరస్తాల్లో ఎక్కడ భూమికుడిన ఇదే విషయం ప్రజల నోళ్ళల్లో మెదులుతోంది... ఇక కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారాన్ని కోల్పోయి ఈసారి కచ్చితంగా ఒక స్పష్టమైన అధికారం దక్కించుకునేలా 60 నుంచి 85 సీట్ల వరకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.. ఎందుకంటే కేవలం అధికార పార్టీ పై వస్తున్న ఆరోపణలను ఆధారంగా చేసుకుని అవినీతిని భూ అక్రమనను దోపిడీని ఆసరాగా చేసుకుని ఇలాంటి ప్రభుత్వం అలాంటి ప్రభుత్వం అని చెబుతూ విద్యార్థులను నిండా ముంచింది. విద్య వ్యవస్థను నాశనం చేస్తుంది అనే ఆరోపణలతో బలంగా నిరుద్యోగుల పిల్లల్లోకి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే చేరిపోయింది...

**ఎందుకంటే తన కుటుంబంలో అవ్వకు పింఛన్ ఇచ్చి మనవడికి ఉద్యోగం రాకపోయే సరికి ఇప్పుడు ఆ మనవడే రచ్చకెక్కి ఇలాంటి ప్రభుత్వాన్ని మనం ఓడించాలి అని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఓయూ స్టూడెంట్స్ వినూత్నమైన ప్రచారాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తావు న్నారు. కాబట్టి అధికార పార్టీపై అవినీతి భూఆక్రమణలు ఇలాంటి సంక్షేమ పథకాలు నోచుకోనివి అమలుకు దూరంగా ఉన్నవి అందులో జరిగిన అవినీతి కాలేశ్వరం ప్రాజెక్టు ఉద్యోగాల కల్పన విషయంలో పూర్తిగా వెనుకబడి పోయినందున ఈ పార్టీకి వచ్చే ఓట్లు కాంగ్రెస్ వైపు మళ్లే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి...**

ఇక భారతీయ జనతా పార్టీ 2018 నుంచి కాస్త ఊపులో ఉన్న తెలంగాణలో అంత బలంగా సీట్లను రాబట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంది.. అదే నేపథ్యంలో 25వ తేదీన సాక్షాత్ భారత ప్రధాని కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లాంటి దేశ నేతలే తెలంగాణ రాష్ట్రంలో పలు దఫాలుగా ప్రచారం చేసే వీలు కల్పించుకునే తరుణంలో కచ్చితంగా బిజెపి తెలంగాణలో కాస్త ఎక్కువ సీట్లను రాబట్టుకునే అవకాశాలు కనిపిస్తాయి. అంటే బిజెపికి 30 నుంచి 45 మధ్య వరకు వచ్చే అవకాశాలు అయితే స్పష్టంగా కనిపిస్తున్నాయి... ఎందుకంటే డబుల్ ఇంజన్ సర్కార్ను ఏర్పాటు చేసుకుందామని భారతీయ జనతా పార్టీ నేతలు పదేపదే చెబుతున్న ఎప్పుడైతే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా బండి సంజయ్ ని మార్పు చేసిన బిజెపి పార్టీ కిషన్ రెడ్డికి అధికారం కట్టబెట్టడంతో బీసీ వర్గాల్లో పూర్తిగా బిజెపి పార్టీ కొంత అసహనానికి గురైనట్టుగా తెలుస్తోంది..

**అందుకే బిజెపి బీసీ ముఖ్యమంత్రి అనే నినాదంతో ఎన్నికలు దిగుతున్న బిజెపికి మాత్రం ఓటు వేసేందుకు సీనియర్ సిటిజెన్లు అంతగా మొగ్గు చూపడం లేదు.. అందుకని బిజెపి అంతంత మాత్రమే తెలంగాణలో సీట్లు రాబట్టుకునే అవకాశం మెండుగా కనిపిస్తోంది.. ఇక మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో శాసనసభకు పోటీ చేసే బి.ఎస్.పి పార్టీ నియోజకవర్గాల్లో ఒకటి లేదా ఐదు స్థానాలు గెలుచుకునే అవకాశాలు లేకపోలేదు...**

నాయకులు నేతలు లీడర్లు ఎంతమంది ఎన్ని కహానీలు చెప్పినా తెలంగాణ రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం అనేది కొనసాగుతుంది అది కాంగ్రెస్ పార్టీలోనే మంటరగులుతూ ఉందనేది నగ్నసత్యం... ఆ నిశ్శబ్ద విప్లవం రగిలించే మంట తెలంగాణ రాష్ట్రమంతా అంటుకుంటే ఆ మంటల్లో అధికార ప్రభుత్వం కాలిపోక తప్పదు... కాదు లేదు కూడదు అనే పదాల్లోకి వెళితే అధికార పార్టీ చావు తప్పి కన్ను లొట్ట పోయినట్టుగా అధికారం మళ్లీ అందిపుచ్చుకోవచ్చు... ఇదంతా కాదు ఎవరికి మెజారిటీ రాదు హంగ్ ఏర్పాటవుతుంది అనే అనుమానాలకు నేపథ్యంలో కచ్చితంగా తెలంగాణ ప్రజలు ఏ పార్టీకు ఒక పార్టీకి స్పష్టత మైన సంఖ్యను అంకెను అందించే వీలుంది... ఎందుకంటే తెలంగాణ ఉద్యమ చరిత్రలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే క్రమంలో తెలంగాణ జాతి మమేకమై పోరాటం చేసింది కాబట్టి తెలంగాణ కాంక్ష నెరవేరింది.. ఇలాంటి నేపథ్యం గల తెలంగాణ చరిత్రలో హంగ్ వచ్చే అవకాశం నాయకులు ఎంత మంది చెప్పినప్పటికీ హంగ్ వచ్చే అవకాశం లేదు... మొత్తానికి అవకాశవాదుల రాజకీయ ఎన్నికల సమరంలో సీటు దక్కించుకునేది ఎందరో ఓటమిని చవిచూసేది ఎందరో తెలంగాణ ప్రజలే నవంబర్ 30వ తేదీన నిర్ణయిస్తారు... అంతలోపే నాయకులు చెప్పే మాటలు చెప్పే అంకెలు గెలిచేసి సీట్లు ఇవన్నీ కల్లబొల్లి కహానీలే.....



...కడారి శ్రీనివాస్
రాజకీయ విశ్లేషకులు

## రేవంత్.. ఒంటరి పోరాటం

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 23 :

తెలంగాణ ఎన్నికల్లో అందరూ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ గెలిచిందని దుష్ప్రచారం చేస్తున్నారని బండి సంజయ్ బహిరంగంగానే చెబుతున్నారు. కాంగ్రెస్ గెలిచేది లేదని సచ్చేది లేదని కేసీఆర్ కూడా బహిరంగసభల్లో అంటున్నారు. అసలు కాంగ్రెస్ గెలుపు అనే మాట రెండు పోటీ పార్టీల నుంచి రావడం ఆసక్తికరమే. ఆరు నెలల కిందట రేసులో లేదనుకున్న కాంగ్రెస్ ఇలా మార్పు చెందడం అనూహ్యామే. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రెండు ఎన్నికల్లో ఓడిపోయింది. కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణాలేమిటన్నదానిపై రకరకాల విశ్లేషణలు ఉన్నాయి. తెలంగాణ తెచ్చింది కేసీఆర్ అని ప్రజలు నమ్మడమేనని ఎక్కువ మంది చెప్పుకుంటారు. కాంగ్రెస్ నేతలూ అదే ప్రచారం చేసుకుంటారు. తెచ్చింది కేసీఆర్ అయితే.. ఇచ్చింది కాంగ్రెస్. ఇచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు ఎందుకు ఆదరించలేదు. ఈ ప్రశ్నకు చాలా మందికి ఆన్సర్ తెలిసినా చెప్పరు. తెలియని వాళ్లూ ఎక్కువగానే ఉంటారు. తెలంగాణ ఇచ్చినా కాంగ్రెస్ ను ప్రజలు ఆదరించకపోవడానికి కారణం నాయకత్వ లోపం. అవతలి వైపు కేసీఆర్ బాహుబలిలా నిలబడ్డారు. మరి కేసీఆర్ ను ఢీకొట్టే నేత ఎవరు ?. ఈ డైలమాలో ప్రజలు ఉండబట్టే ప్రజలు చాన్సివ్వలేదు. అంటే.. అసలు కారణం నాయకత్వం. గొప్ప టీమ్ ఉంటే సరిపోదు అందర్నీ ఏకతాటిపై నడిపించే నాయకుడు ఉండాలి. ఆ నాయకుడికి ప్రజల్లో పరపతి ఉండాలి. ప్రత్యర్థికి ధీటైన నాయకుడు అనిపించాలి. ప్రత్యామ్నాయం తానే అనిపించగలగాలి. అలాంటి నాయకుడు లేక.. బహునాయకత్వం వల్ల కాంగ్రెస్ ఓడిపోయింది. 2014లో కానీ... 2018లో కానీ కాంగ్రెస్ తరపున ప్రచారాన్నిభుజాన వేసుకుని నడిపించిన నాయుకుడు లేకపోవడం వల్లనే ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీకి అతడే ఒక సైన్యం అన్నట్లుగా మారారు రేవంత్ రెడ్డి. రోజుకు నాలుగైదు నియోజకవర్గాలు చుట్టబెడుతున్నారు. మధ్యలో ప్రెస్ మీట్లు పెడుతున్నారు. ఇతర కార్యక్రమాలకు వెళ్తున్నారు. పార్టీ అగ్రనేతలు వస్తే రిసీవ్ చేసుకుంటున్నారు. పార్టీలో చేరడానికి వచ్చే వాళ్లతో సమావేశం అవుతున్నారు. మీడియా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. కేసీఆర్, కవిత, కేటీఆర్, హరీష్ రావులు బీఆర్ఎస్ తరపున చేస్తున్న పనులన్నింటినీ .. కాంగ్రెస్ తరపున రేవంత్ రెడ్డి ఒక్కరే చేస్తున్నారని అనుకోవచ్చు. తెలంగాణలో సీనియర్ నాయకులు కొదువలేదు. కానీ వారు రేవంత్ లా రాష్ట్రం మొత్తం తిరిగి ప్రచారం చేయలేరు. జనాకర్షక శక్తి అంత గొప్పగా లేదు. కేసీఆర్ ఢీకొట్టగలిగే నేతగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. ఫలితంగా రేవంత్ రెడ్డినే కాంగ్రెస్ పార్టీకి కీలక నేతగా ఎదిగారు. రేవంత్ రెడ్డే ప్రత్యేక వ్యూహంతో ప్రచారం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఎక్కడకు వెళ్లినా మంచి జనాదరణ కనిపిస్తోంది. కాంగ్రెస్ నాయకత్వం పట్ల ప్రజల్లో



పెరిగిన ఆదరణకు ఈ జన నినాదం సాక్ష్యంగా కనిపిస్తోంది. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ గ్యారంటీ పై భరోసా కలిగేలా చేయడానికి రాహుల్, ప్రియాంక గాంధీలు ఎక్కవ రోజులు తెలంగాణలో ప్రచారం చేసేలా ఒప్పించగలిగారు. రేవంత్ రెడ్డి వ్యూహాలపై.. పార్టీపై ఉన్న నిబద్ధతపై హైకమాండ్కు ఎంతో నమ్మకం ఉంది. అందుకే కాంగ్రెస్ హైకమాండ్.. ప్రతీ విషయంలోనూ రేవంత్ కు సపోర్ట్ చేస్తూ వస్తోంది. రేవంత్ అందర్నీ కలుపుకుని వెళ్లేందుకు తాను ఓ మెట్టు దిగడానికి కూడా వెనుకాడనని చెప్పడమే కాదు చేసి చూపించారు. పార్టీని నష్టపరిచిన కొంత మంది క్షమాపణ చెప్పమన్నా చెప్పారు. కామారెడ్డిలో కేసీఆర్ పై పోటీ చేయడానికి రేవంత్ సరైన నాయకుడని భావించడం కూడా ఆయన ప్రాధాన్యను హైకమాండ్ గుర్తించిందనడానికి ఓ కారణం అనకోవచ్చు. ఆటలో అయినా రాజకీయాల్లో అయినా గెలుపోటములు తేడా కొంతే ఉంటుంది. తెలంగాణ ఎన్నికల్లో 60 సీట్లు తెచ్చుకుంటే గెలుపు. 59 దగ్గర ఆగినా పరాజయమే. ఆ ఒక్కటే విజయాన్ని నిర్దేశిస్తుంది. అలాంటి డిఫరెన్స్ వచ్చేది సమర్థమైన నాయకుడు ఉన్నప్పుడే. ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ లో ఇద్దరు సమర్థులైన నేతల మధ్య పోరాటం జరుగుతోంది. ఎవరిది పైచేయి అనేది డిసెంబర్ మూడో తేదీన తెలుతుంది.

# అందరూ సమిష్టి కృషియే గెలుపుకు నాంది

✍ జయభేరి, ఉప్పల్:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు మద్దతుగా మల్లాపూర్ శివ హొటెల్, ECIL X రోడ్ వద్ద కేటీఆర్ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రోడ్డు షో కి విచ్చేసిన సోదర సోదరీమణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.. అందరికీ నమస్కారాలు. మీ అందర్నీ చూస్తుంటే ఉప్పల్లో గెలిచిపోయామనిపిస్తుంది. బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఈరోజు అందరూ సమిష్టిగా పని చేస్తున్నారు. ఇక్కడికి విచ్చేసిన మీ అందరిని చూస్తుంటే ఏ పోటీ లేకుండానే ఎలక్షన్ అయిపోయినట్లుగా కనబడుతుంది. గడిచిన ఐదు సంవత్సరాలలో ఉప్పల్ నియోజకవర్గంలో మంచినీళ్లు, రోడ్లు, చెయ్యాల్సిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేస్తున్నాం. ఇంకా చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి. 30 తారీఖు మీరందరూ ఓటింగ్ లో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి, అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతున్నాను. మేము చేసిన అభివృద్ధి మీ కళ్లముందే స్కై వాక్ రూపంలో కనపడుతుంది. మెట్రోని ఈసీఐఎల్ కాప్ర దాక తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. తప్పకుండా తీసుకెళ్తాము. డ్రైనేజీ వ్యవస్థని మంచిగా చేసుకోవాల్సిన అవసరం ఉంది అది కూడా తప్పకుండా చేస్తాము. ఉప్పల్లో ఉండే పారిశ్రామిక వాడల వారందరికీ







24గంటలు కరెంట్ ఇవ్వడం వల్ల సంపూర్ణంగా ఉత్పత్తి జరుగుతుంది. వారికి ఇంకా కొన్ని మంచి కార్యక్రమాలు రూపొందించబోతున్నాం. డిసెంబర్ 3 తర్వాత, కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత, నాలుగు కొత్త కార్యక్రమాలు మొదలు పెడుతున్నాము. అవన్నీ కూడా డిసెంబర్ 3 తారీకు తర్వాత లక్ష్మారెడ్డి గెలిచాక ఆ కొత్త కార్యక్రమాలు మొదలు పెడతాము. మొదటిది సౌభాగ్య లక్ష్మి కార్యక్రమం. 18 ఏండ్లు నిండిన మహిళలందరికీ నెలకు 3వేల రూపాయల భృతి ఇచ్చే కార్యక్రమం. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం. అదేవిధంగా కేసీఆర్ బీమా అనే కార్యక్రమం. ఇవన్నీ గెలిచిన తర్వాత అమలు చేస్తాము. ఉప్పల్లో డెవలప్మెంట్ జరగాలన్నా, ఐటీ కంపెనీలు రావాలన్నా, మన రహదారులు బాగుపడాలన్నా, కెసిఆర్ నాయకత్వంలో బాగుపడతాయి తప్ప అల్లాటప్ప నాయకుల వల్ల కాదు. 30 వ తారీఖు నాడు తప్పకుండా ఓటింగ్లో పాల్గొనండికారు గుర్తుకు ఓటెయ్యండి, భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించండి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్ ప్రధాన కార్యదర్శి లు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## బిఎల్ఆర్ కు భారీగా పెరుగుతున్న ఓటు బలం

✍ జయభేరి, ఉప్పల్ :

బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని ఉప్పల్ మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సిల్వర్ ప్రింట్ అధినేత సీతారామ రాజు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూనే, తమ కాలనీ తన వంతుగా ఉప్పల్ డివిజన్లో ఉన్న తన వాళ్లందర్నీ ఏకం చేసి ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ మైనారిటీ ఇన్చార్జ్ బద్రుద్దీన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## జోరుగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

✍ జయభేరి, మేడ్చల్ :

గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి,అమరం హేమంత్ రెడ్డి లు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి చామకూర మల్లారెడ్డికి మద్దతుగా మున్సిపల్ పరిధిలోని 11,12 వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రతిఒక్కరిని కలిసి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతి నెలా సౌభాగ్యలక్ష్మి పథకం కింద సరుకులు కొనేందుకు రూ.3వేలు ఇస్తామన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. ఆసరా పింఛన్ రూ.5వేలు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచుతామన్నారు. రైతు బంధు రూ.16వేలు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని రూ.15 లక్షలకు పెంచుతామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ సన్న బియ్యం అందించడంతోపాటు రైతు బీమా తరహాలో రూ.5 లక్షల బీమా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సొంగరి సత్తిరెడ్డి, లక్ష్మీనారాయణ ఆలయ చైర్మన్ దామన్నగారి కృష్ణా రెడ్డి, నాయకులు కమ్మరి బుచ్చయ్య చారి, రమేష్, శ్రీనివాస్ రావు, నర్సింహా, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.





## గడప గడపకు బిజెపి ప్రచారం

✍ జయభేరి, మేడ్చల్ :

ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశంలో అందిస్తున్న అవినీతి రహిత పాలనలో దేశం సుభిక్షంగా ఉందని,ప్రజలు ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ప్రజలు మద్దతు ఇవ్వాలని మేడ్చల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీ లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి పాలిత రాష్టాల్లో చేస్తున్న అభివృద్ధిని చూసి తెలంగాణలో కూడా బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క అవినీతి ఆరోపణలు లేకుండా సుపరిపాలన అందిస్తుందని అలాంటి పాలన తెలంగాణలో కొనసాగలంటే బిజెపి అభ్యర్థికి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమరం సరస్వతి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, నాయకులు రవీందర్ గౌడ్, మలిగే అశోక్, కావేరి శ్రీధర్, విక్రమ్, నవీన్, బండారి నరేష్, వెంకటేష్, అరుణ్, నవనిత తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి మల్లారెడ్డి కి భారీ షాక్

✍ జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ దర్గా దయాకర్ రెడ్డికి భారీ షాక్. ఆయన అనుచరులు చింతల నరసింహ రెడ్డి, కాటపాల కుమార్, బొట్టుమంచి సునీల్, క్రిష్ణ చారీ తదితరులు వందలాది మంది కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి విధానం నచ్చకనే కాంగ్రెస్లో చేరుతున్నామని తెలిపిన నాయకులు.



## విద్యాభివృద్ధిపై ప్రభుత్వం చర్చకు సిద్ధమా..?

✍ జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో మేడిపల్లి లో సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. SNDP కాలువ ఏమైంది? ఫ్లై ఓవర్ ఎందుకు పూర్తి చెయ్యలేదు? డిగ్రీ కాలేజీ ఏమైంది? ఇంటర్మీడియట్ కాలేజీ ఏమైంది? ఈ ప్రాంతం పట్ల అవగాహన లేదు! కాలనీ పేర్లు కూడా తెలియనీ నువ్వు ఒక మంత్రి వా??? పైసలతో ఓట్లు పడే కాలం పోయింది. ఈ కార్యక్రమములో పీర్జాదిగూడ ప్రజాప్రతినిధులు , యువజన కాంగ్రెస్ , NSUI , మహిళా కాంగ్రెస్ , SC సెల్ , BC సెల్ , మైనారిటీ సెల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై చేరికలు

✍ జయభేరి, ఉప్పల్ :

హబ్సిగూడ డివిజన్ నగర్ నవరంగూడ కు చెందిన బైరిపాక రజిని ఆధ్వర్యంలో గ్రూప్ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున కేసీఆర్ గారు చేసిన అభివృద్ధిని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ చారి సోమిరెడ్డి కాలేరు నవీన్ పాల్గొన్నారు గులాబీ కండువా కప్పుకున్న బైరి రజిని గ్రూప్ సభ్యులు రేణుక, ఆశా బేగం, నీలిమ, రజియా బేగం, లక్ష్మి, పావని, సునీత, స్వరూప, కౌసల్య, యాదమ్మ, నాగమణి, రాణి యమునా సుల్తానా బేగం ఆశ బేగం, శ్యామల, బృందావని, అనిత, లావణ్య, స్వరూప, విజయశాంతి, గౌసియా, పర్వీన్ బేగం, సైదా ఫాతిమా, సల్మాబేగం, ఫాతిమా, ఫర్హీం, షేక్ రిజ్వానా, సైనా, షబానా బేగం బండారి లక్ష్మారెడ్డికి తమ పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ నీ అభివృద్ధి చేసి చూపిస్తా


- BRS ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

✍ జయభేరి, ఉప్పల్ :

Dr AS రావు నగర్ డివిజన్ లో పాదయాత్ర లో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు హాజరయ్యారు. పలు సమస్యల గురించి విన్నవిస్తూనే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో



గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామంటూ, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు సోమ శేకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, పావని రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి jayabheridaily.com




# పోస్టల్ బ్యాలెట్ 26 వరకు పొడిగింపు

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

**జయభేరి, సూర్యాపేట :**

జిల్లాలోని ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న పి.ఓ, ఏ.పి.ఓ అలాగే ఓ.పి.ఓ లు ఎన్నికల శిక్షణ కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లను వినియోగించుకోవాలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా తేదీ 23.11.2023 నుండి 25.11.2023 వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సమయం ఇవ్వడం జరిగిందని తదుపరి 26.11.2023 ఒక్క రోజు పొడిగించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ సిబ్బంది సంబంధిత ఆర్.ఓ కార్యాలయాలలో రేపటి నుండి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇతర జిల్లాలో ఓటు ఉంటే వారికి ప్రత్యేకంగా ఆయా జిల్లాల నుండి పోస్టల్ బ్యాలెట్ వస్తుందని అట్టి సిబ్బందికి ప్రత్యేకంగా ఎస్.వి. డిగ్రీ కళాశాలలో తేదీ 25.11.2023 అలాగే 26.11.2023 రెండు రోజులు పోస్టల్ బ్యాలెట్ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనైనదని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# పీర్జాదీగూడ మేయర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదీగూడ కాంగ్రెస్ పార్టీ నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రూ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై మేడిపల్లి పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే గత ఆదివారం నాడు పీర్జాదీగూడ నగర పరిధిలోని ఏవీ ఇన్ఫో ప్రైడ్ లోని 207ఎ ప్లాట్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నగదు డంపు చేశారనే విశ్వసనీయ సమాచారంతో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మేయర్ జక్క వెంకట్ రెడ్డి,అతని అనుచరులు సాయి జగన్,వెంకటేష్ గౌడ్,శంకర్ రెడ్డి,జావీద్ లు తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారాని శ్రీలత బద్రూ నాయక్ అదే రోజు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు పై ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# ప్రజల కోసం పుట్టిన ప్రజల కోసమే చస్తా

**జయభేరి, ఘట్కేసర్ :**

మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు హనుమాన్ గారి ఆధ్వర్యంలో ఎన్ఎఫ్సీ నగర్, ఘట్కేసర్ టౌన్, కొండాపూర్ గ్రామం లో ప్రచార కార్యక్రమము,400 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం నీ అభివృద్ధి చేయడానికి మీ ముందుకి ఓ అన్నగా, తమ్ముడిగా,మీ ఇంటి బిడ్డగా విద్యావంతుడిగా. మీ ముందుకు వచ్చాను కావున ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆశీర్వదిస్తే గ్రామాలను పట్టణాలను అభివృద్ధిలో నడిపిస్తారని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మున్సిపల్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలు ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి చేస్తామని హామీలకే పరిమితమయ్యారు తప్ప, అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఏ యొక్క పేద వాడికి సరైన పథకాలు అందలేదని పథకాల పేరుతో పదవులు అనుభవించారే. తప్ప పేద ప్రజలను, మధ్యతరగతి ప్రజలను విద్యార్థులను యువకులను నిరుద్యోగులను ఏనాడు పట్టించుకోని పాపాన పోలేదని కావున ప్రతి ఒక్కరూ ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదించి భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని అభ్యర్థించారు.

# బిఎస్పీ పార్టీ పెరుగుతున్న బలగం



**జయభేరి, సూర్యాపేట :**

దోసపాడు, నాగులపాడు గ్రామాలలో బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ ప్రచారం. ప్రచారంలో భాగంగా 500 మంది కార్యకర్తలు బీఎస్పీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ బహుజనుల కోసం పోరాటం చేస్తున్న బిఎస్పి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అగ్రకుల నాయకుల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బహుజన బిడ్డనైనా నన్ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దోసపహాడ్ గ్రామం నుంచి బొబ్బని నవీన్, సింగం లింగరాజు, చింతల రమేష్ ల ఆధ్వర్యంలో పందిరి వీరస్వామి, చింతల వీరయ్య, బొల్క సీతారాములు, సింగం నాగరాజు, సింగం శంకర్, వసంత లింగరాజు, సింగం నవీన్, బోల్క మని, తూర్పాల శ్రీను, చింత లింగయ్య, సింగం రాకేష్, కర్ణం కోటేష్, దొండ నాగయ్య, సింగం సాంబయ్య, భారీ పెద్ద కాశయ్య, ఎం రుబీన్, నరేష్ నాతో పాటు 300 మంది బీఎస్పీ పార్టీలో చేరారు. నాగులపాడు గ్రామం నుంచి కుక్కడపు రవి, సైదులు, సుమన్, యాదగిరి, కొండల్, నాగయ్య, దాసరి లింగయ్య, గోపాల్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామిరెడ్డి, నకరికంటి వెంకన్న, ఆవుల అంజయ్య, టిడిపి మండల కార్యదర్శి జనార్ధన చారి, శెట్టిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రచార దృశ్యమాలిక













# డబ్బు.. మద్యం లేకుండా ప్రమాణం చేసి ఎన్నికలకు వెళ్దాం

- బిఆర్ఎస్ ప్రభుత్వం లో యువత మద్యం మత్తుకు బానిసలు అవుతున్నారు.
- బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు పార్టీలు అగ్రకుల నాయకుల కోసం పనిచేస్తే...
- బీఎస్పీ మాత్రమే బహుజనుల కోసం పోరాటం
- నిరుద్యోగ సమస్య పోవాలంటే బహుజన రాజ్యం రావాలి...
- బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి.
- కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికిన మహిళలు
- వివిధ గ్రామాల నుంచి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలోకి రాజీనామా చేసి 1200 మంది బిఎస్పీ పార్టీలో చేరిక
- బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య



**జయభేరి, సూర్యాపేట :**

డబ్బు మందు పంపిణీ చేయకుండా దమ్ముంటే బొడ్రాయి వద్ద ప్రమాణాలు చేసి ఎన్నికలకు వెళ్లాలని బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలకు బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సవాల్ విసిరారు. ప్రచారంలో భాగంగా గురువారం దోసపాడు, నాగులపహాడ్, నారాయణగూడం, అన్నారం బ్రిడ్జి, అన్నారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలోని గ్రామ దేవతలకు, బొడ్రాయిల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలోని పలువురు పెద్దలకు శాలువతో సన్మానించారు. అయ్యప్ప స్వాములకు కాళ్లు మొక్కి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అంతకుముందు తెలంగాణ ఉద్యమకారుడు వేణుగోపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారు మాట్లాడుతూ అభివృద్ధిపై నిలదీస్తే అక్రమ కేసులు పెట్టి, అత్యాయత్నానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్పడుతున్నారని అన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్సీలు సర్పంచ్ లుగా ఉన్న ఒక అగ్రకుల నాయకుడు లేనిది మంత్రి జగదీష్ రెడ్డిని కలవలేమని అన్నారు. నోటుకు, ఓటుకు అమ్ముడుపోవద్దని ముందు తరాల భవిష్యత్తు కోసం బిఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. అన్నారం గ్రామంలో ప్రసంగిస్తుండగా వర్షం వస్తున్న పట్టించుకోకుండా, వర్షంలో తడుస్తూ జాన్ అన్న మాటలను శ్రద్ధగా విన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామిరెడ్డి, నకరికంటి వెంకన్న, ఆవుల అంజయ్య, మండల కార్యదర్శి జనార్ధన చారి, శెట్టిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు. దోసపహాడ్ గ్రామం నుంచి బొబ్బని నవీన్, సింగం లింగరాజు, చింతల రమేష్ ల ఆధ్వర్యంలో పందిరి వీరస్వామి, చింతల వీరయ్య, బొల్క సీతారాములు, సింగం నాగరాజు, సింగం శంకర్, వసంత లింగరాజు, సింగం నవీన్, బోల్క మని, తూర్పాల శ్రీను, చింత లింగయ్య, సింగం రాకేష్, కర్ణం కోటేష్, దొండ నాగయ్య, సింగం సాంబయ్య, భారీ పెద్ద కాశయ్య, ఎం రుబీన్, నరేష్ నాతో పాటు 300 మంది బీఎస్పీ పార్టీలో చేరారు. నాగులపాడు గ్రామం నుంచి కుక్కడపు రవి, సైదులు, సుమన్, యాదగిరి, కొండల్, నాగయ్య, దాసరి లింగయ్య, గోపాల్ తదితరులు పార్టీలో చేరారు. నారాయణగూడ గ్రామం నుంచి పర్సనబోయిన శేఖర్, గోపాల్, నరేందర్, రేఖ సత్యం, బాతుకు నాగయ్య, పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే గా గెలిచి ప్రవీణ్ కుమార్ కి జన్మదిన సందర్భంగా బహుమతిగా ఇస్తా
- డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుగులోతు పార్వతి రమేష్ నాయక్

**జయభేరి, సిరోల్ :**

డోర్నకల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిచి ప్రవీణ్ కుమార్ కి బహుమతిగా ఇస్తానని డోర్నకల్ నియోజకవర్గం అభ్యర్థి గుగులోతు పార్వతి రమేష్ నాయక్ అన్నారు. గురువారం సిరోల్ మండలం అందనాలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ రథసారథి, రాష్ట్ర అధ్యక్షులు,ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి జన్మదిన కార్యక్రమాన్ని జిల్లా, అసెంబ్లీ నాయకులతో కలసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి గుగులోత్ పార్వతిరమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యాధికారాన్ని సాధించడం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 300 రోజులు బహుజన రాజ్యాధికార యాత్ర చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా ఉన్నప్పుడు ఎంతోమంది పేద విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, పైలట్లుగా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే విధంగా కృషి చేసిన వ్యక్తి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పేర్కొన్నారు, ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి అయితే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి పంపిణీ చేస్తాం, ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తాం, ప్రతి మండలం నుంచి వందమంది విద్యార్థులను విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించే విధంగా కృషి చేస్తాం,ఐదు సంవత్సరాల కాలంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. పండిన ప్రతి పంటకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం, ధరణి పోర్టల్ రద్దు చేస్తాం, ఇల్లు లేని వారికి 550 చదరపు అడుగుల ఇంటి స్థలం పంపిణీ చేస్తాం, ఇల్లు కట్టుకునే వారికి ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తాం, ప్రతి కుటుంబానికి 15 లక్షల ఆరోగ్య భీమా ప్యాకేజ్ 25 వేల కోట్లతో పౌష్టిక ఆహార ఆరోగ్య బడ్జెట్ ఏర్పాటు చేస్తాం, గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంక్షేమ బోర్డు 5000 కోట్లతో ఏర్పాటు చేస్తాం, మహిళలకు ఉచితంగా వాషింగ్ మిషన్లు, స్మార్ట్ ఫోన్ మరియు డ్రైవింగ్ శిక్షణ కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఎల్. విజయ్ కాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐతం ఉపేందర్, జిల్లా కార్యదర్శిఅయినాల పరుశురాములు, ఈసీ నెంబర్ ఎడ్ల శ్రీను, నియోజకవర్గ అధ్యక్షులు భాషిపంగు మహేందర్ నియోజవర్గ నాయకులు తగరం శ్రీరామ్ మాహిళా కన్వీనర్స్ జినక సువార్త,స్వరూప, జనక కృష్ణమూర్తి,పోలేపాక ప్రవీణ్, బాసు నాయక్,జాగటి సునీల్, గుగులోతు రామారావు నాయక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..!

- నేను కింది నుంచి వచ్చిన వాడిని నా జీవితాంతం ప్రజల సేవకే అంకితం అవుతాను
- బిఎస్పి సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

వట్టే జానయ్య అను నేను మీ బిడ్డగా మీకోసం ఈ వలసవాద తుంగతుర్తి దొరలకు వ్యతిరేకంగా నా ప్రాణాలను సైతం పణంగా పెట్టి మనకోసం పోరాడుతున్నాను. తెలంగాణ వస్తే మన బతుకులు బాగుపడతాయని అనుకున్నాం . కానీ నేడు రాష్ట్రం సిద్ధించినంక దొరల కబంద హస్తాల్లో చితకలబడి పోతోంది అనుకోలేదు. అందుకోసమే నేను బడుగుల వైపు ప్రయాణిస్తున్న బహుజన సమాజ్ పార్టీ కి ఆకర్షితుల్ని,ఐ మన అభివృద్ధి కోసం పోరాడుదాం అని నిర్ణయించుకొని నేడు సావోరేవో తేల్చుకోవాల్సిన అవసరం వుంది అంటూ దొరల మరి మేమా అని ముందుకు వచ్చాను. నన్ను ఆశీర్వదించండి.




# సిడిని ఆవిష్కరించిన వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

పాపులర్ సింగర్ సాగర్ల మంజుల యాదవ్ పాడిన పాట సిడిని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జానన్న పై జరుగుతున్న అక్రమ దాడులను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. హత్య రాజకీయాల నేపథ్యంలో పాడిన పాట "జానన్నకు అండగా.. జనమంతా ఉండగా" పాటను పాడినట్లు తెలిపారు. అనంతరం వట్టే జానయ్య యాదవ్ గారు మాట్లాడుతూ ఈ పాటల ద్వారా సంక్షేమ పథకాల పేరుతో, హత్య రాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల కు తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామిరెడ్డి, సర్పంచి కేశ బోయిన మల్లయ్య, ఎంపీటీసీ ఉప్పుల మల్లయ్య, బొల్లి సైదులు, భారీ అశోక్, సాగర్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కోసం పోరాటం చేసింది భారత కమ్యూనిస్టు

**జయభేరి, ఖమ్మం :**

టేకులపల్లి మండలం పాత తడికలపూడి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే సారయ్య పాల్గొని మాట్లాడుతూ .ప్రత్యేక తెలంగాణ నినాదం ఇచ్చింది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె సారయ్య తెలిపారు. విద్యార్థుల బలిదానాలు సబ్బండ వర్గాల పోరాటాలకు చలించి శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే సీఎంగా కేసీఆర్ గద్దెనెక్కి ఏర్పాటు చేసుకున్న ప్రగతి భవన్ ను కేసీఆర్ కుటుంబ భవనగా చేసుకున్నాడని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె సారయ్య విమర్శలు గుప్పించారు గురువారం టేకులపల్లి మండలం పాత తలకలపూడి గ్రామంలో సిపిఐ పార్టీ బలపరిచిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గారి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం పాల్గొని ప్రజలని ఉద్దేశించి మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకు పోయిందన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం నిందించింది సిపిఐ పార్టీ నే అన్నారు తెలంగాణలో అన్ని పక్షాల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి నష్టపోయిందన్నారు. కెసిఆర్ ఇచ్చిన హామీలు పూర్తి కాలేదని కేవలం పేపర్ పై మాత్రమే కనిపించింది అన్నారు. ధరణి పోర్టల్ వల్ల లాభ పడ్డది టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రమేనని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నట్లుగా తెలిపారు. సిపిఐ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గారి హస్తం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సభలో సిపిఐ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోతు రామచందర్ ఏఐటియుసి మండల వైస్ ప్రెసిడెంట్ అయిత శ్రీరాములు సహాయ కార్యదర్శి వాసం భద్రయ్య కమల్ రాంబాబు నరేష్ నరేందర్ భారతి విద్యా కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఓట్ల కోసం వస్తే సమస్యలపై నిలదీయాలి

- పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు

**జయభేరి, సూర్యాపేట :**

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ పార్టీలన్నీ పోటీపడి వాగ్దానాలను ప్రకటిస్తున్నాయని, ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం అత్యంత అవినీతిపరులు,దుర్మార్గులు గత పాలనలో చేసినటువంటి అవినీతి,అక్రమాలన్నిటిని మరిచి నిజాయితీ పరులుగా ముసుగు వేసుకొని, పారదర్శకమైన పాలన అందిస్తామని ఓట్ల కోసం ప్రజల దగ్గరికి రావడం సిగ్గుచేటు అన్నారు. ప్రజల మౌలికమైన సమస్యలు పట్టని రాజకీయ నాయకులు రకరకాల వాగ్దానాలు చేస్తూ హంగు, ఆర్భాటాలతో ప్రచారం చేసి ప్రజలను మరొకసారి మోసగిస్తున్నారని వాపోయారు. పూర్తిగా విద్యను కాషాయికరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ, వ్యాపారికరించే కుట్రలకు పూనుకున్నారని, నిరుద్యోగ సమస్యను తీవ్రం చేశారని,అందుకే ఓట్ల కోసం వచ్చే రాజకీయ పార్టీలకు సమస్యలు ముందు పెట్టి ప్రశ్నించి, నిలదీయాలని ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు, మేధావులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజద్, అశోక్, కార్తీక్, ప్రశాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

**జయభేరి, సూర్యాపేట :**

మాచారం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న వట్టే జానయ్య యాదవ్. పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామంలో నూతనంగా నిర్మించి న శ్రీ సీతారామచంద్రస్వామి, ఆంజనేయ, కీర్తిద్వజ, ఆత్యాది నవగ్రహ, గణపతి, సుబ్రహ్మణ్య, రాధా సమేత శ్రీ కృష్ణ స్వామి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నాతాల రామిరెడ్డి, మండల కార్యదర్శి జనార్ధన చారి, బిఎస్పీ జిల్లా నాయకులు, ఆవుల అంజయ్య, నకరికంటి వెంకన్న,బొల్క రాములు, అంజయ్య, వీరబోయిన సైదులు, పరాల సాయి తదితరులు పాల్గొన్నారు.





# పటేల్ రమేష్ అన్నా మజాకా..!

**జయభేరి, సెంటర్ రిపోర్ట్,**

ఆయన జోష్ వేరు, ఆ మాట, ఆ ముక్కుసూటి తనం, ఆ నడవడిక, ఆ హుందాతనం, ఆ జన నీరాజనం ఆయనకే సొంతం. ఆయన రాకతో కాంగ్రెస్ హుషారు మరింత జోష్ నింపుతున్న పటేల్ రమేష్ రెడ్డి. పటేల్ వేరు దామోదర్ రెడ్డి వేరు అన్న మాటలకు దీటైన సమాధానం చెబుతూ మాది కాంగ్రెస్ కుటుంబం అంటూ ప్రజల కోసమే మా జీవితం అంటూ కదిలిన రమేష్ అన్న. అన్న రాకతో దామన్నకు మరింత బలం చేకూరి సూర్యాపేటను నియంతల శాసిస్తున్న టిఆర్ఎస్ నాయకున్ని పారదూలాడని వారి నుండి ప్రజలను కాపాడాలని నిర్ణయించుకొని నేడు తెలంగాణ నిచ్చిన కాంగ్రెస్ పార్టీ కి పట్టంకట్టెల ప్రచారం ముమ్మరం చేశారు. ఎంతైనా ఇద్దరు ఇద్దరే సూర్యచంద్రులు కలిస్తే ఇక సూర్యాపేటకు చీకటి తొలిగినట్టే.









# పిల్లలమర్రి నుంచి బిఎస్పి లో చేరికలు

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట రూరల్ మండలం పరిధిలోని పిల్లలమర్రి గ్రామం నుంచి బత్తిని సైదులు, బంటు నాగయ్య, తీగల సైదులు, చెరుకుపల్లి శ్రీను ల కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి సమక్షంలో బిఎస్పి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సోమగాని లింగస్వామి, పాశం చంద్రశేఖర్, జేరిపోతుల సత్యనారాయణ, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేటలో బారి వర్షం

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేటలో గురువారం సాయంత్రం బారి వర్షం కురిసింది.దీనితో సూర్యాపేట లోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి.పలు గ్రామాల నుండి పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యారు. వ్యవసాయ మార్కెట్ కు రైతులు తీసుక వచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది.ఉదయం నుండే వాతావరణం అనుకూలంగా లేక పోవటంతో కొంత మేర వ్యాపారస్తులు ఇబ్బందులు లేకుండా అప్రమత్తము అయ్యారు.



# అనుకున్నది సాధించాను

అందంతో పాటు అద్భుతాభినయంతో హిందీ చిత్రసీమలో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది అగ్ర కథానాయిక కత్రినా కైఫ్. ఇటీవలే 'టైగర్ 3' చిత్రంతో ప్రేక్షకులముందుకొచ్చిందీ భామ. గురువారంతో ఈ అమ్మడు ఇరవై ఏండ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్‌మీడియాలో అభిమానులతో ప్రత్యేకంగా ముచ్చటించింది. సుదీర్ఘ కెరీర్‌లో తన విజయాల పట్ల సంతృప్తిగా ఉన్నానని, కోరుకున్నది సాధించానని ఆనందం వ్యక్తం చేసింది. ఆమె మాట్లాడుతూ 'ఈ ప్రయాణం ఓ కలలా గడచిపోయింది. ప్రతీ చిత్రానికి నటనలో పరిణతి సాధించాను. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ మొదలుకొని యాక్షన్ జోనర్ సినిమాల్లో నటించాను. ఈ ప్రయాణంలో ఎన్నో జ్ఞాపకాలున్నాయి. ఇండస్ట్రీలో పోటీ గురించి నేనెప్పుడూ ఆలోచించలేదు. నాకు నేనే పోటీగా భావించా. పాత్రలపరంగా కొత్తగా కనిపించేందుకు ప్రయత్నించా. భవిష్యత్తులో మరిన్ని ఛాలెంజింగ్ రోల్స్ స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నా' అని పేర్కొంది.



# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్

విరాజ్ అశ్విన్, పూజిత పొన్నాడ జంటగా నటిస్తున్న చిత్రం 'జోరుగా హుషారుగా'. అనుప్రసాద్ దర్శకుడు. నిరీష్ తిరువిధుల నిర్మాత. ఈ చిత్రాన్ని డిసెంబర్ 15న విడుదల చేయబోతున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. నిర్మాత మాట్లాడుతూ 'యూత్‌ఫుల్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది. టీజర్, పాటలకు మంచి స్పందన లభిస్తున్నది' అన్నారు. సాయికుమార్, రోహిణి, మధునందన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ప్రణీత్ మ్యూజిక్, దర్శకత్వం: అనుప్రసాద్.



# 21 ఏండ్ల తర్వాత

భారతీయ చిత్రసీమలో లివింగ్ లెజెండ్స్‌గా పేరు పొందారు అగ్ర నటులు కమల్‌హాసన్, రజనీకాంత్. దేశవ్యాప్తంగా వీరిద్దరికి ఉన్న అభిమానగణం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇదిలావుండగా 21 ఏండ్ల తర్వాత ఈ సూపర్‌స్టార్స్ ఇద్దరూ ఒకే స్టూడియోలో తమ సినిమాల షూటింగ్స్ సందర్భంగా కలుసుకోవడం విశేషం. వివరాల్లోకి వెళితే.. కమల్‌హాసన్ 'ఇండియన్ 2' షూటింగ్ చెన్నైలోని ప్రసాద్ స్టూడియో ఎరీనాలో జరుగుతున్నది. దీనికి సమీపంలోనే రజనీకాంత్ 170వ చిత్రం షూటింగ్ జరుగుతున్నది. ఈ విషయం తెలుసుకున్న అగ్ర హీరోలిద్దరూ గురువారం ఉదయం షూటింగ్ లొకేషన్‌లో కలుసుకున్నారు. 21 సంవత్సరాల తర్వాత షూటింగ్ లొకేషన్‌లో వీరిద్దరు కలుసుకున్నారని, ఇదొక ప్రత్యేక సందర్భమని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కమల్‌హాసన్, రజనీకాంత్ తమ చిత్రాల తాలూకు గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. గతంలో బాబా, పంచతంత్రం సినిమాల షూటింగ్ సందర్భంగా వీరిద్దరూ కలుసుకున్నారు. సూపర్‌స్టార్స్ ఇద్దరూ కలుసుకున్న ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.



# యాక్షన్, ఎమోషన్ కలబోతగా 'యానిమల్'

రణబీర్‌కపూర్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన 'యానిమల్' చిత్రం డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. రష్మిక మందన్న కథానాయిక. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు, పాటలకు మంచి స్పందన లభించింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సినిమాలో రణబీర్‌కపూర్, అనిల్ కపూర్ తండ్రీ కొడుకులుగా నటిస్తున్నారు. ఎమోషనల్ సీన్స్‌తో పాటు యాక్షన్ ఘట్టాలతో ట్రైలర్ ఆకట్టుకుంది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మార్క్ మేకింగ్‌తో మెప్పించారు. తన తండ్రిని చంపిన వారి తలలు తీస్తానని రణబీర్‌కపూర్ ప్రతిజ్ఞ చేయడం..ఈ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు భావోద్వేగభరితంగా అనిపించాయి. సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో ట్రైలర్ ఆకట్టుకుంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com